సాక్షి
పశ్చిమగోదావరి
శనివారం । 20 । ఏప్రిల్ । 2024



ఆటోను ఢీకొన్న బైక్

ఆటోను బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పాత చింతలపూడిలో ఘటన జరగ్గా విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. 8లో ▸

జగన్ పాలనకు ఆకర్షితులై..

సీఎం జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి భారీగా చేరికలు ఉంటున్నాయి. 8లో ▸



రేషన్ బియ్యం పట్టివేత

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకుని సీజ్ చేసినట్లు నూజివీడు సివిల్ సప్లయిస్ స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. 8లో ▸

న్యూస్‌రీల్

బెదిరింపుల్లో దిట్ట.. గొడవల్లో ఘనాపాటి

తాడేపల్లిగూడెం జనసేన అభ్యర్థి బొలిశెట్టి అఫిడవిట్‌లో బెదిరింపు కేసులు



తాడేపల్లిగూడెం: ఆయన బెదిరింపుల్లో దిట్ట. గొడవల్లో ఘనాపాటి. బెదిరింపులంటే సాధారణ ప్రజలనే కాదు.. పోలీసులను సైతం. ఇక పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంలో తన మార్కు దౌర్జన్యం రుచి చూపిస్తారు. ఇవేవో కావాలని ఆయనపై బురద జల్లే ఆరోపణలు కావు సుమా.. ఆయన నామినేషన్ సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లోనే ఈ అంశాలు ఆ సంగతిని తేటతెల్లం చేస్తున్నాయి. ఇంతకీ ఆయనెవరో కాదు జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్. శుక్రవారం తాడేపల్లిగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు తన నామినేషన్‌ను ఆయన రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. అందులో ఆయనపై నమోదైన కేసులను పరిశీలిస్తే.. పేకాట, విధి నిర్వహణలో పోలీసు సిబ్బందిని బెదిరించడం, అక్రమంగా గోడ కూలగొట్టి యజమానులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి పలు కేసులు తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఉన్నట్టు అఫిడవిట్‌లో చూపించారు. వాటిపై పట్టణ ప్రజల్లోనూ చర్చ జరుగుతోంది. ఇంకా తన అఫిడవిట్‌లో ఆయన వెల్లడించిన ఆస్తుల వివరాలిలా ఉన్నాయి. తన పేరిట ఉన్న చరాస్తుల విలువ రూ.15.92 కోట్లుగా పేర్కొన్నారు. స్థిరాస్తుల విలువ రూ.6.4 కోట్లు, భార్య అనురాధ పేరిట రూ.2.27 కోట్లుగా వివరించారు. తన పేరిట రూ.3.4 లక్షల విలువైన బంగారం, భార్య పేరిట రూ.6.8 లక్షల విలువైన బంగారం, వివిధ బ్యాంకుల్లో తన పేరిట రుణాలు రూ.17.18 కోట్లు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట ఉన్న కియా కారు, ఇతర వాహనాలు కలిపి రూ.98.92 లక్షల విలువ చేస్తాయని చూపించారు.

నిబంధనలు కాలరాసి.. గందరగోళం సృష్టించి..

టీడీపీ, జనసేన శ్రేణుల కవ్వింపు చర్యలు



తణుకులో బారికేడ్ల వద్ద పోలీసులను తోసేస్తున్న టీడీపీ, జనసేన కార్యకర్తలు

తణుకు అర్బన్: తణుకులో వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ కొద్దిపాటి గందరగోళానికి దారితీసింది. మంత్రి కారుమూరి, టీడీపీ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ ఒకేరోజు నామినేషన్లు వేయడంతో ఇరు వర్గాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొన్నా మంత్రి కారుమూరి ఎన్నికల నియమావళి పాటించి హుందాగా వ్యవహరించడంతో సమస్య తీవ్రతరం కాలేదు. తణుకు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి కారుమూరి ఎన్నికల అధికారి కార్యాలయం వద్ద బారికేడ్ల వరకు భారీ ర్యాలీగా వచ్చి అక్కడి నుంచి ఐదుగురిని మాత్రమే కార్యాలయంలోకి తీసుకువెళ్లారు. అరగంట తర్వాత ఆ ప్రాంతానికి నామినేషన్ వేసేందుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ టీడీపీ, జనసేన కార్యకర్తలను నియంత్రించకుండా బారికేడ్ల వద్ద చొచ్చుకుని లోపలకు వచ్చేందుకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రతిఘటించినా టీడీపీ, జనసేన కార్యకర్తలు నిబంధనలకు నీళ్లొదిలి ఎన్నికల అధికారి కార్యాలయం వరకూ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. తమ పార్టీ కార్యకర్తలను రాధాకృష్ణ నియంత్రించకుండా వ్యవహరించిన తీరు పోలీసులకు ఆగ్రహం తెప్పించింది. రాష్ట్రపతి రోడ్డులో బారికేడ్ల ముందు ఉన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులను టీడీపీ, జనసేన కార్యకర్తలు కవ్వించి గొడవకు ప్రేరేపించినా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనంతో ఉండటంతో పాటు పోలీసులు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో గొడవ సద్దుమణిగింది.

నేత్రపర్వం.. ఏకాదశి ఉత్సవం



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న ఏకాదశి ఉత్సవాన్ని శుక్రవారం రాత్రి వేడుకగా నిర్వహించారు. క్షేత్ర పురవీధుల్లో తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. ఏకాదశిని పురస్కరించుకుని ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అర్చకులు తొళక్క వాహనంపై ఉంచి సుగంధ భరిత పుష్పమాలికలతో విశేషంగా అలంకరించారు. పూజాదికాలను జరిపి హారతులిచ్చారు. అనంతరం స్వామివారి వాహనం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా క్షేత్ర పురవీధులకు పయనమైంది. భక్తులు శ్రీవారికి నీరాజనాలను సమర్పించారు.

నామినేషన్ల కోలాహలం

- రెండో రోజు 'పశ్చిమ'లో వెల్లువ
- భారీగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల దాఖలు
- జన సందోహంగా ర్యాలీలు
- 'పశ్చిమ'లో 24 మంది..
- ఏలూరులో ఏడుగురు నామినేషన్లు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: బలమైన ముహూర్తం కావడం, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు అన్ని విధాలా అనుకూలంగా ఉండటంతో శుక్రవారం పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఎంపీ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 25 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. నరసాపురం లోక్‌సభ స్థానం పరిధిలో ఎక్కువ మంది వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు భారీ ర్యాలీతో అట్టహాసంగా నామినేషన్లకు తరలివెళ్లారు.

ఊపందుకున్న ప్రక్రియ

ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన క్రమంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఊపందుకుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించారు. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులుగా కలెక్టర్లు వ్యవహరిస్తుండగా కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం ఎంపీ స్థానంతో పాటు ఐదు అసెంబ్లీ నియోజవర్గాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు భారీ ర్యాలీలుగా వెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు. ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి సగటున 4 సెట్ల వరకు ఒక్కో అభ్యర్థి నామినేషన్లు వేశారు.

భారీగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు

నరసాపురం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాల భీమవరం కలెక్టరేట్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సుమిత్‌కుమార్‌గాంధీకి నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థులుగా తణుకు నియోజకవర్గం నుంచి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు, ఆచంట నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, నరసాపురం నియోజకవర్గం నుంచి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, భీమవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఉండి అభ్యర్థిగా నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు నామినేషన్లు సమర్పించారు. ఏలూరు జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా గోపాలపురం నియోజకవర్గం నుంచి మంత్రి తానేటి వనిత, దెందులూరు నియోజకవర్గం నుంచి కొఠారు అబ్బయ్యచౌదరి నామినేషన్లు దాఖలు చేశారు. కొఠారు అబ్బయ్యచౌదరి పెదవేగి మండలం రాట్నాలమ్మవారి ఆలయం నుంచి దెందులూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.



తణుకు అర్బన్: తణుకులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు అందిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



భీమవరం: భీమవరంలో కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



పెనుగొండ: ఆచంట వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు



నరసాపురం: నరసాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



ఉండి: ఉండి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

ఉండిలో చర్చనీయాంశంగా..

సాక్షి, భీమవరం: ఉండి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు పేరు ప్రకటించినా తదనంతర పరిణామాల నేపథ్యంలో ఈ స్థానానికి రఘురామకృష్ణరాజు పేరు తెరపైకి వచ్చింది. ఇద్దరూ ఎవరికి వారు టీడీపీ అభ్యర్థులు తామేనని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో రఘురామకృష్ణరాజు తరపున ఆయన భార్య కనుమూరి రమాదేవి నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రంలో పేర్కొనడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

ఐదుగురు అభ్యర్థులు.. ఏడు నామినేషన్లు

భీమవరం (ప్రకాశంచౌక్): పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం నలుగురు అభ్యర్థులు ఆరు సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ తరపున గూడూరి ఉమాబాల రెండు సెట్లు, వైఎస్సార్‌సీపీ తరపున గూడూరి జగదీష్‌కుమార్ ఒక సెట్టు, స్వతంత్ర అభ్యర్థిగా మహబుబాబాద్‌కు చెందిన గోటేటి లక్ష్మీ నరసింహరావు రెండు సెట్లు, మరో స్వతంత్ర అభ్యర్థిగా తణుకుకు చెందిన ఉందుర్తి ప్రసన్న కుమార్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. మొత్తంగా రెండు రోజుల్లో ఐదుగురు అభ్యర్థులు ఏడు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారని కలెక్టర్ తెలిపారు.

మిగిలిన పార్టీల నుంచి..

ఆచంట టీడీపీ అభ్యర్థిగా పితాని సత్యనారాయణ, పాలకొల్లు టీడీపీ అభ్యర్థిగా నిమ్మల రామానాయుడు, తణుకు టీడీపీ అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం జనసేన అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్, ఉండి నుంచి ఎంపీ రఘురామకృష్ణరాజు తరపున ఆయన భార్య నామినేషన్ దాఖలు చేశారు. పాలకొల్లు కాంగ్రెస్ అభ్యర్థిగా కొలకలూరి అర్జునరావు, తాడేపల్లిగూడెం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా దేవకి పద్మావతి నామినేషన్లు సమర్పించారు. ఏలూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా కావూరి లావణ్య, ఇండిపెండెంట్‌గా బొకినాల కోటేశ్వరరావు, ఉంగుటూరు జనసేన అభ్యర్థిగా పత్సమట్ల ధర్మరాజు, కైకలూరు కాంగ్రెస్ అభ్యర్థిగా బొడ్డు నోబుల్, జైభీమ్‌రామ్ భారత్ పార్టీ అభ్యర్థిగా జి.సతీష్‌కుమార్ నామినేషన్ వేశారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వ హించేందుకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆనంద ఇన్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ ప్రారంభానికి కనీసం 90 నిమిషాల ముందు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్‌లో ఉండాలన్నారు. మౌలిక వసతులను తనిఖీ చేయడంతో పాటు ధ్రువీకరించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో పరిస్థితులను అవగాహన చేసుకుని పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈసీఐ నిబంధనల ప్రకారం మాక్‌పోల్ నిర్వహణకు పరిశీలించాలన్నారు. పోలింగ్ సందర్భంలో పోలింగ్ ఏజెంట్లు ఫిర్యాదు చేస్తే వాటిని గోప్యంగా ఉంచి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ అబ్జర్వర్లు మైక్రో అబ్జర్వర్ల పనితీరును గమనిస్తారని జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమించామన్నారు.

అది విషనాగుల కూటమి

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కాలకూట విషం కక్కే విషనాగుల కూటమి అని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. శుక్రవారం తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కూటమిలో ఉన్న వారంతా పేకాటరాయుళ్లే అని దుయ్యబట్టారు. తాను ఊరు బాగు కోసమే రాజకీయాల్లో ఉంటున్నానని, స్వార్థం కోసం కాదని చెప్పారు. ఏడో సారి పోటీకి దిగుతున్నానని, తనకు రాజకీయాలు ఏమీ కొత్త కాదన్నారు. ఎన్నికల తరుణంలో పార్టీలు మారడం, చేరడం సహజమేనన్నారు. తాను ఎవరినీ దూరం పెట్టలేదని, ద్వేషించలేదన్నారు. 2014 ఎన్నికల్లో కొందరు సీనియర్లు తప్పుడు రాజకీయాలు చేసి తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నారని, ఊరు బాగు కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానన్నారు. తాను ఆనాడు పోటీ చేయకుంటే సెటిల్‌మెంట్ గ్యాంగులు, రౌడీలు, గూండాలు, పేకాటరాయుళ్ల ఈ ప్రాంతాన్ని కలుషితం చేసేవారన్నారు. అప్పుడు తాను పోటీ చేసి ఓడించాననే కక్షతో ఆ విషనాగులన్నీ ఇప్పుడు మళ్లీ ఒకచోటకు చేరాయని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమిలో ఉన్నవారికి గతంలో ఒకరికొకరు గొడవలు ఉంటే తాను పరిష్కరించి పంపిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రధాన వ్యాపార కేంద్రంగా తాడేపల్లిగూడెంలో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా వ్యాపారం చేసుకునే వాతావరణం తాను కల్పిస్తానని, శాంతిభద్రతలను కాపాడతాననే విశ్వాసం వాణిజ్య వర్గాల్లో ఉందని చెప్పారు. అక్కాచెల్లెళ్లకు తాను ఉన్నాననే ధీమా ఉందన్నారు. ప్రజలంతా మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉండటంతో కొందరు కూటమిగా చేరి విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని మంత్రి కొట్టు ధీమా వ్యక్తం చేశారు.

ప్రత్యర్థి పార్టీ అభ్యర్థినే.. కానీ ఫ్యాన్ ఫ్యాన్స్‌ని..

పశ్చిమగోదావరి డెస్క్: అవును నేను ప్రత్యర్థి పార్టీ అభ్యర్థినే.. కానీ ఫ్యాన్ ఫ్యాన్స్‌ని.. అంటున్నారట ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని పలువురు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు. తమ సన్నిహితులతో మనసు విప్పి మాట్లాడుకునే సందర్భాల్లో వీరు చేస్తున్న వ్యాఖ్యలు చూసి వారి సన్నిహితులు.. ఏమైందన్నా నీ మైండ్ ఖరాబైందా అని అంటున్నారంట. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నావ్.. నేను మాత్రం జగన్ ప్రజలకు చేస్తున్న సేవకే ఫ్యాన్స్ అయ్యానంటున్నావ్.. ఇదేందన్నా అని ప్రశ్నిస్తున్నారంట. అసలు విషయం ఏంటంటే.. ఎన్నికల బరిలో కూటమి తరపున నిలిచిన పలువురు అభ్యర్థులు ఓట్లు అభ్యర్థిస్తూ జనం దగ్గరికి వెళుతున్నారు. ఎక్కడికి వెళ్లినా.. జగన్ అందించిన పథకాలతో తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మారాయని.. తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు జగనన్న బాటలు వేస్తున్నాడని.. పింఛన్లు తమ ఇంటికే వలంటీర్లను పంపించి అందిస్తున్నాడని.. ప్రజలు చెబుతుండటం చూసి అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారట. ఇక చేసేదేమీ లేక తమ ప్రభుత్వం వచ్చినా అవన్నీ అమలు చేస్తామని చెబుతున్నారట. అయితే.. ఇవన్నీ జగనన్నే ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఇస్తుంటే.. ఇంక మీకెందుకు ఓటేయడం.. అని ప్రశ్నిస్తున్నారట. దీంతో ఆయా అభ్యర్థులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారట. ఎక్కడికి వెళ్లినా.. కొంతమంది ముక్తసరిగా, మొక్కుబడిగా ముఖంలో లేని నవ్వు పులుముకొని కనిపిస్తుండటం గమనించిన నేతలు.. వారి ఓటు కచ్చితంగా తమకు పడదని ఫిక్సయి పోతున్నారంట. ఈ పరిస్థితులపై లోతుగా ఆలోచిస్తున్న నేతలు.. సీఎం జగన్ పేదల జీవితాల్లో ఎంతటి మార్పు తెచ్చాడో కదా అని అనుయాయుల వద్ద ప్రస్తావిస్తే.. అవునన్నా మాకూ జగన్ పథకాలు అందుతున్నాయ్.. కానీ మనం తొలి నుంచీ ఈ పార్టీనే నమ్ముకుని ఉన్నాం కాబట్టి.. ఇందులోనే తిరుగుతున్నామని చెబుతున్నారంట. తమ అనుచరుల ఓట్లు తమకు పడినా.. వారి కుటుంబసభ్యుల ఓట్లు మాత్రం పడతాయనే గ్యారెంటీ లేదని ఆయా అభ్యర్థులు అయోమయంలో పడుతున్నారంట. ఈ నేపథ్యంలోనే జగన్ విజన్‌కు సలామ్ కొడుతూ.. నేను కూడా ఫ్యాన్ ఫ్యాన్సే అంటున్నారంట. కానీ తనకే ఓటు వేసి గెలిపించాలని మాత్రం ఓటర్లను ఇంటింటికీ వెళ్లి బతిమాలుకుంటున్నారంట. అదండీ సంగతి!

నరసాపురంలో నవోదయం

- ప్రధాన రాజకీయ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బీసీ మహిళ
- 70 ఏళ్ల చరిత్రలో తొలిసారి
- ఇప్పటివరకు అగ్రవర్ణాలకే పట్టం
- బీసీలకు పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీ
- నామినేషన్ దాఖలు చేసిన ఉమాబాల

సాక్షి, భీమవరం: నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గంలో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. ఎంపీ అభ్యర్థిగా బీసీ సామాజికవర్గానికి చెందిన మహిళా నేత నామినేషన్ దాఖలు చేసి సమర శంఖం పూరించారు. 70 ఏళ్ల చరిత్రలో ప్రధాన రాజకీయ పార్టీ నుంచి ఎంపీగా ఒక బీసీ మహిళ పోటీలో నిలవడం ఇదే మొదటిసారి. సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నరసాపురం లోక్‌సభ స్థానం చరిత్రను తిరగరాస్తూ మహిళా న్యాయవాది గూడూరి ఉమాబాలకు అవకాశం కల్పించారు.



భీమవరంలో నామినేషన్‌కు పాదయాత్రగా వెళుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

16 సార్లు ఎన్నికలు : నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. 1957 నుంచి 2019 వరకు 16 సార్లు ఎన్నికలు జరగ్గా 14 సార్లు క్షత్రియ, రెండు సార్లు కాపు సామాజికవర్గానికి చెందిన వారు ఎంపీలుగా గెలుపొందారు. అత్యధికంగా ఎనిమిది సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, నాలుగు సార్లు టీడీపీ, రెండు సార్లు బీజేపీ, ఒకసారి సీపీఐ, గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపొందాయి. వీరిలో చాలామంది స్థానికేతరులు కావడంతో ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదన్న విమర్శలున్నాయి. ఎన్నికల ఖర్చు దృష్ట్యా ఇక్కడ పోటీ చేయాలంటే సంపన్న కుటుంబాల వారై ఉండాలన్న పేరుంది. ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ ఈ స్థానం నుంచి మహిళకు పోటీ చేసే అవకాశం కల్పించలేదు.

తొలిసారి బీసీ మహిళ

బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధి, మహిళా సాధికారతకు వైఎస్సార్‌సీపీ అధిక ప్రాధాన్యమిస్తోంది. పార్టీ, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో అన్నింటా వారికే అగ్రతాంబూలం ఇచ్చారు సీఎం జగన్. అదే క్రమంలో నరసాపురం ఎంపీ సీటును భీమవరం పట్టణంలోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన బీసీ మహిళా నాయకురాలు, న్యాయవాది గూడూరి ఉమాబాలకు కేటాయించి సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. తొలిసారిగా వెనుకబడిన వర్గాల వారికి నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించడంపై ఇప్పటికే జిల్లాలోని బీసీ సంఘాలు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపాయి. ఎన్నికల ప్రచారంలో ఉమాబాలకు అపూర్వ స్వాగతం పలుకుతున్నాయి.

అట్టహాసంగా నామినేషన్

వైఎస్సార్‌సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాల శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో భీమవరంలోని చినరంగనిపాలెం వద్ద గల పార్టీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం నుంచి మారుతీనగర్‌లోని కలెక్టరేట్ వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉమాబాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు రెండు సెట్లు నామినేషన్లను అందజేశారు.

జగన్ పాలన సువర్ణాధ్యాయం : ఉమాబాల

సీఎం జగన్ పాలన బడుగు, బలహీన వర్గాల వారికి సువర్ణ అధ్యాయమని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి ఉమాబాల అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కలెక్టరేట్ బయట ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నరసాపురం చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా బీసీ మహిళనైన తనకు పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. సీఎం జగన్ పాలనపై ప్రజలకు ఎనలేని విశ్వాసం ఉందని, ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్ని సామాజికవర్గాల వారు తనను తమ ఇంటి సొంత ఆడపడుచులా ఆదరిస్తున్నారన్నారు. జిల్లా ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలతో వచ్చే ఎన్నికల్లో తనతో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, గోకరాజు నరసింహులు, కోరుకొల్లు బాబు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు గూడూరి శ్రీనివాసరావు, మేడిది జాన్సన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్, కోడే విజయలక్ష్మి, చెల్లుబోయిన పాపారావు, బోల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు ఆకర్షితులై..

క్లుప్తంగా

నామినేషన్ పత్రాలతో శ్రీవారిని దర్శించిన మంత్రి కారుమూరి



శ్రీవారి ఆలయ తూర్పు రాజగోపురం వద్ద కుటుంబ సభ్యులతో మంత్రి కారుమూరి

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, తణుకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. భార్య లక్ష్మీ కిరణ్, కుమారుడు, ఏలూరు వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌తో కలసి ఆలయానికి విచ్చేసిన ఆయన ముందుగా స్వామి, అమ్మవార్ల వద్ద నామినేషన్ పత్రాలను ఉంచి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. తరువాత నామినేషన్ వేసేందుకు ఇక్కడి నుంచి తరలివెళ్లారు.

రేషన్ బియ్యం పట్టివేత

ముసునూరు: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకుని సీజ్ చేసినట్లు నూజివీడు సివిల్ సప్‌లై స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ గుండుబోయిన వెంకటేశ్వరరావు చెప్పారు. ఎన్టీర్ జిల్లా గంపలగూడెం మండలం నుంచి వ్యాన్‌లో 3.50 టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, రమణక్కపేట వద్ద ఏలూరు డీఎస్‌ట, ఏఎస్‌ట ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున దాడి చేసి పట్టుకున్నామన్నారు. పట్టుబడిన బియ్యాన్ని సీజ్ చేసి స్థానిక రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. యజమానులు కొడాలి వంశీకృష్ణ, మాదిరాజు కృష్ణశివదీప్, పెద్దిరెడ్డి రామచంద్రరావు, చారిలపై ముసునూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడితే సహించేది లేదని, బాధ్యులపై క్రిమినల్ కేసులు విధించడంతోపాటు, కఠిన చర్యలు తీసుకుంటామని డీటీ హెచ్చరించారు.

- వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు
- వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగిస్తారంటూ ఆశలు
- వైఎస్సార్ సీపీ క్యాడర్‌తో కలిసి ప్రచారం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు నమ్మి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్: సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అధికారంలో ఉండాలని, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను గెలిస్తామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకులు ఈలి వెంకట మధుసూదనరావు (ఈలి నాని) వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ఈలి నానినీ ఆయన గృహంలో ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల నిర్వహణ, పార్టీ గెలుపునకు సంబంధించి పలు విషయాలను చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సంక్షేమ పాలన నచ్చి వైఎస్సార్ సీపీలో చేరారన్నారు. జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణను గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయంపై సీఎం వైఎస్ జగన్ తనతో పలుమార్లు ఫోన్ ద్వారా చర్చించారన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు కొట్టుతోపాటు పార్టీ పెద్దలతో నిత్యం ప్రచారంలో పాల్గొంటానన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల గెలుపునకు సహకరిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, చిరకాల మిత్రులైన ఈలి నాని వైఎస్సార్ సీపీలోకి రావడం సంతోషకరమన్నారు. ఈలి నాని కుటుంబం రాజకీయంగా నియోజకవర్గానికి అమితమైన సేవలందించారన్నారు. సమన్వయంతో ముందుకు సాగాలని పార్టీని గెలిపించాలని వైఎస్ జగన్‌మోహనరెడ్డి చెప్పారని కొట్టు వెల్లడించారు. కాపులందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే తనకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చారన్నారు. అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం, మల్లుల విజయ్, పిల్లా నర్సింహారావు, చెన్నా జనార్దన్, కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు ఉన్నారు. స్థానిక పాతూరు ప్రాంతానికి చెందిన పుప్పాల శివాజీ ఈలి నాని సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శివాజీని పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేస్తానని శివాజీ చెప్పారు.



మాజీ ఎమ్మెల్యే ఈలి నానిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



వైఎస్సార్ సీపీలో చేరిన పుప్పాల శివాజిని పార్టీ కండువాతో ఆహ్వానిస్తున్న కొట్టు సత్యనారాయణ



తణుకులో పార్టీలో చేరిన వారితో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

వైఎస్ జగన్ పాలన నచ్చే..

తణుకు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులవ్వడంతోపాటు చంద్రబాబు అండ్‌కో దుష్టకూటమి కలయికను నిరసిస్తూ టీడీపీ, జనసేన పార్టీల నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 5వ వార్డు టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 కుటుంబాలు శుక్రవారం రాత్రి మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు చేస్తున్న దుష్ట రాజకీయాన్ని చూడలేకపోతున్నామని ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలన మరో ఐదేళ్లు కొనసాగించేందుకు మేమంతా సిద్ధమంటూ పార్టీలో చేరుతున్న వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నానని, పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి కారుమూరి కండువాలు వేసి ఆహ్వానించారు. 5వ వార్డు ఇన్‌చార్జ్ సుద్దుల పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, నాయకులు పంపన సుబ్బారావు, తణుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్ల నాని నామినేషన్‌తో పార్టీలో జోష్

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో రోజురోజుకూ వైఎస్సార్‌సీపీ సమరోత్సాహంతో దూసుకుపోతోంది. ప్రతి రోజూ టీడీపీ, జనసేన నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని నామినేషన్ వేయడంతో నాయకుల్లో జోష్ కనిపిస్తుండగా, టీడీపీ డీలా పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నగరంలోని టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ వైపు ఆకర్షితులవుతున్నారు. ఏలూరులో టీడీపీ నేతల మోసపూరిత హామీలతో ఆ పార్టీలో చేరిన వారు సైతం వెనక్కి వస్తూ వైఎస్సార్‌సీపీలో చేరుతుండటం విశేషం.

పార్టీలో చేరికలు

ఏలూరు వన్‌టౌన్ 1వ డివిజన్‌కు చెందిన టీడీపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల నాని సమక్షంలో 1వ డివిజన్ కార్పొరేటర్ ఆరేపల్లి రాధిక, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేపల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో 200 మందికి పైగా టీడీపీ కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే నాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. పామర్తి సాయి, తాత నటరాజ, పామర్తి సుధీర్, తాత రంగబాబు, ఆరేపల్లి ప్రకాష్, కర్రి ప్రకాష్, వీరంకి సత్యనారాయణ, బాలు తదితరులు ఉన్నారు. అలాగే నగరంలోని కొత్తపల్లి గంగాధరరావును టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురిచేసి, బలవంతంగా టీడీపీ నాయకులు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేర్చారు. కానీ రాష్ట్రంలోనూ, ఏలూరు నియోజకవర్గంలోనూ ప్రజల్లో వైఎస్సార్‌సీపీ పట్ల పెరుగుతున్న ఆదరణ చూసి గంగాధరరావు తిరిగి వైఎస్సార్ సీపీలో చేరారు. ఏలూరులో ఎమ్మెల్యే ఆళ్ళనాని విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే నాని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కిలాడి దుర్గారావు, ఇడా చైర్మన్, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, క్లస్టర్-3 పార్టీ అధ్యక్షులు మంచెం మైబాబు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ వైఎస్‌వీ శివరావు ఉన్నారు.



ఎమ్మెల్యే ఆళ్ల నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



ఎమ్మెల్యే నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

టీడీపీని వీడి.. వైఎస్సార్ సీపీలోకి

నగరానికి చెందిన అయినపర్తి శ్యామ్, బొద్దాని మౌనిక, గొట్టాపు నర్సింహ తదితరులు టీడీపీను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో వీరిందరికీ ఎమ్మెల్యే ఆళ్ళనాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను ఐదేళ్ళ పాటు దోచుకున్న జన్మభూమి కమిటీలు కావాలా, లేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కిలాడి దుర్గారావు, ఏలూరు డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్ ఉన్నారు.

వైఎస్సార్ సీపీలోకి ముండూరు టీడీపీ నాయకులు



బలుసు ప్రభాకర్‌ను వైఎస్సార్ సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వరుస చేరికలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ముండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బలుసు ప్రభాకర్, సీఎం వైఎస్ జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం చూసి ఆకర్షితులయ్యారు. ఈ మేరకు రాట్నాలకుంటలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

యలమంచిలి: వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. కాంభొట్లపాలెంలో శుక్రవారం తన కుమారుడు సాయి బాలాజీలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి ఓట్లు అభ్యర్థించారు. గోపి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలన్నీ లబ్ధి చేకూరాలంటే తప్పనిసరిగా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఎంపీ ఓటు గూడూరి ఉమాబాలకు, ఎమ్మెల్యే ఓటు తనకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని గోపి కోరారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, సర్పంచ్ అనిశెట్టి మల్లిక నవణ్, తుంగా అమూల్య, ఎంపీటీసీ కంబాల సత్యశ్రీ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శీలం వీరబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, పాలకొల్లు ఏఎంసీ డైరెక్టర్ మంద హరికుమార్ పాల్గొన్నారు.



కాంభొట్లపాలెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి

సంక్షేమాభివృద్ధి జగనన్నకే సాధ్యం

భీమడోలు: ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రతి కుటుంబం సంక్షేమాభివృద్ధిని సాధించిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులో శుక్రవారం సాయంత్రం ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు గ్రామంలోని లక్ష్మయ్య మిల్లు, శివాలయం, సంతమార్కెట్, శెట్టి బలిజ తదితర ఏరియాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరిగే అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తొలుత మహిళలు హారతులు పట్టి దీవించారు. అక్కాచెల్లెమ్మలను, అన్నా తమ్ముళ్లను, అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరించి వాసన్న కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. మరో ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఓటు ద్వారా తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్; ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్; ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, సీహెచ్‌సీ చైర్మన్ చింతా రాము, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, అల్తి శ్రీనివాస్, అల్తి గోపి పాల్గొన్నారు.



భీమడోలులో ఓ మహిళను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఒకే ఈతలో జర్మన్ షెపర్డ్‌కు 12 పిల్లలు



కుక్కపిల్లలకు జన్మనిచ్చిన జర్మన్ షెపర్డ్

నరసాపురం రూరల్ : నరసాపురం స్టేషన్‌పేటకు చెందిన దీపాటి సందీప్‌కు చెందిన జర్మన్ షెపర్డ్ జాతి శునకం అరుదుగా ఒకే ఈతలో 12 పిల్లలకు జన్మనిచ్చింది. వీటిలో 4 మగ, 8 ఆడ పిల్లలు ఉన్నాయి. దీనిపై నరసాపురం పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ వై.సుధాకర్ మాట్లాడుతూ ఒకే కాన్పులో 12 పిల్లలకు జన్మనివ్వడం అరుదైన విషయమన్నారు. ఎక్కువ సంఖ్యలో పుట్టిన పిల్లల్లో చివరి 2 లేదా 3 పిల్లలు బలహీనంగా ఉండి మరణిస్తాయన్నారు. విదేశీజాతి కుక్కలు వేడిని తట్టుకోలేవని, పరిసరాలు చల్లగా ఉండేటట్లు చూడాలని, ఆహారం విషయంలోకూడా జాగ్రత్తలు తీసుకోవాలని యజమానికి సూచించారు.

వ్యాన్ ఢీకొని యార్డు గుమాస్తా మృతి

పెంటపాడు : పెంటపాడులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అత్తిలికి చెందిన దామిశెట్టి శ్రీనివాసరావు గూడెం మిర్చి యార్డులో గుమస్తాగా పనిచేస్తున్నాడు. రోజూలాగా గ్రామం నుంచి మోటార్ సైకిల్‌పై యార్డుకు వెళుతుండగా, సమయంలో గూడెం నుంచి అత్తిలి వైపు వెళుతున్న వ్యాన్ పెంటపాడు వద్ద అతనిని ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్రగాయాలపాలై శ్రీనివాసరావు ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రూరల్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహం లభ్యం

ఉండి: ఉండి కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం ఉండి రైల్వేగేటు సమీపంలో 32 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. ముదురు నీలిరంగు చొక్కా, ముదురు నీలిరంగు బొమ్మలు ఉన్న నిక్కరు ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఉండి వీఆర్వో ఆశీర్వాదం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

వైభవంగా వెంకన్న తీర్థ మహోత్సవం

పెనుమంట్ర: మార్టేరులో ఒకే ఆవరణలో వేంచేసియున్న శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీఏకాంబరేశ్వర సమేత కామాక్షీ దేవి, శ్రీలక్ష్మీ సమేత వరాహ నరశింహస్వామివార్ల కల్యాణ ఉత్సవాలు గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం శ్రీవెంకటేశ్వరస్వామి తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వెలగల వెంకటరెడ్డి, శ్యామల లక్ష్మీ కుమారి దంపతులు, శ్రీఏకాంబరేశ్వర సమేత కామాక్షీదేవి కల్యాణ మహోత్సవాన్ని పడాల వెంకటరెడ్డి సుధారాణి దంపతులు, శ్రీలక్ష్మీ సమేత వరాహ నరశింహస్వామి కల్యాణం దిట్టకుర్తి వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు నిర్వహించగా కల్యాణ ఉత్సవాలను ఆగమ పండితులు శ్రీనివాసుల సీతారామాచార్యులు, శ్రీనివాసుల వెంకటాచార్యులు బ్రహ్మత్వంలో నిర్వహించారు. శ్రీవెంకటేశ్వర యువజన సమాఖ్య, పంచగ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలు జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. స్వామివార్లను గ్రామంలో బాణసంచా కాల్పుల నడుమ ఊరేగించి తీర్థ మహోత్సవాన్ని నిర్వహించారు.



మార్టేరులో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారు

ఆటోను ఢీకొన్న బైక్

వ్యక్తి మృతి, స్కూలు విద్యార్థులకు గాయాలు



శ్రీను మృతదేహం

చింతలపూడి: ఆటోను బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. పాత చింతలపూడిలో శుక్రవారం విద్యార్థులు స్కూలుకు ఆటోలో వెళుతుండగా, ఎదురుగా వేగంగా వచ్చిన ఓ బైక్ ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కృష్ణా జిల్లా గంపలగూడెంకు చెందిన బైముతక శ్రీను (40) అక్కడికక్కడే మృతి చెందగా, ఆటోలో ఉన్న గోపాల్‌రెడ్డి అనే బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం చింతలపూడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మిగిలిన విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని డీఎస్పీ రవిచంద్ర, సీఐ సుధాకర్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి ఎస్సై కుటుంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజు పరామర్శించారు.



ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శిస్తున్న కంభం విజయరాజు

ప్రేమ వివాహం.. యువతి బంధువులపై కేసు నమోదు



ముసునూరు: ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న మేజర్లు అయిన ఓ జంట పోలీసులను ఆశ్రయించగా, యువతి తరపు బంధువులు వ్యతిరేకిస్తూ పోలీసుల విధులకు ఆటంకం కల్పించడంతో యువతి మేనత్తలు, తండ్రితోపాటు మరో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వాసు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. కాట్రేనిపాడుకు చెందిన సొంగా వంశీకృష్ణ, అదే గ్రామానికి చెందిన గుత్తి లావణ్య కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి పెళ్లికి యువతి తరపు బంధువులు నిరాకరించారు. దీంతో వీరు గుడిలో పెళ్లి చేసుకుని, రక్షణ కోసం ముందుగా చింతలపూడి పోలీసులను, అనంతరం ముసునూరు పోలీసులను ఆశ్రయించారు. ఇద్దరూ మేజర్లు కావడంతో ఇరుపక్షాల పెద్దలకు కబురు చేశారు. గురువారం యువకుని బంధువులు స్టేషన్‌కు రాగా, యువతి తరపు బంధువులు రాలేదు. దీంతో యువకుని తల్లిదండ్రులకు ఎస్సై కౌన్సెలింగ్ నిర్వహించి, నూతన వధూవరులను జాగ్రత్తగా చూసు కోవాలని హెచ్చరించి వారికి అప్పగించారు. దీనికి ఆగ్రహిస్తూ, యువతి మేనత్తలు గుత్తి నాగమణి, సొంగా నాగమణి, మరి కొందరు బంధువులు గురువారం రాత్రి స్టేషన్‌కు వచ్చి పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ ధర్నాకు దిగారు. ఎస్సై వారికి ఎంత నచ్చచెప్పినా వినకుండా యువతిని తమకు అప్పగించాలని పట్టుబట్టారు. దీంతో పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన యువతి బంధువులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రంను ప్రారంభిస్తున్న కోన శ్రీనివాసరావు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తాలూకా ఆఫీస్ సెంటర్‌లో శుక్రవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు ఈచలివేంద్రంను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్నందున, స్వచ్ఛంధ సేవా సంస్థలు ముందుకు వచ్చి మరిన్ని వేసవి శిబిరాలు నిర్వహించాలన్నారు. అనంతరం దాహార్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొర్లేపర రాము, కార్యదర్శి నున్న సుందరం, కోశాధికారి బోగవల్లి రమేష్, మహాసభ జిల్లా అధ్యక్షుడు నున్న ఆనంద్, సమయమంతుల వైకుంఠం, సీహెచ్‌వీర్కే గుప్తా, రంగా తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామికి విశేష పూజలు



శ్రీ వాసవిలోని లక్ష్మీనారాయణ స్వామి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో చైత్ర మాసం ఏకాదశి పురస్కరించుకుని గురువారం లక్ష్మీనారాయణ స్వామికి విశేష పూజలు జరిగాయి. ఉదయం విఘ్నేశ్వరపూజ, మూలవిరాట్‌కు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, ఫలారసాలతో విశేషంగా అభిషేకాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ నున్న బాల త్రిపుర సుందర రావు, ఆలయ సెక్రటరీ ఆలపాటి సత్యనారాయణలు పాల్గొన్నారు.


శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలో..
పట్టణంలోని స్థానిక శ్రీ కృష్ణ యోగ ధ్యాన మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మకు పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చనలు, నూతన వస్త్రాలు అలంకరణ, విశేష పూజలు జరిగాయి. ఈ కార్యక్రమాలను మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్‌రాజు పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పెద తాడేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): పెదతాడేపల్లి ప్రధాన విద్యుత్ సబ్ స్టేషన్ 132/33 కేవీ పరిధిలో శనివారం వార్షిక మరమ్మతులు నిమిత్తం ఈ నెల 20వ తేదీ శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు వెల్లడించారు. తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గోయెంకాలో తెలుగు వికీపీడియా వర్క్‌షాప్



గోయెంకా కళాశాలలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్

పెంటపాడు: మండలంలోని డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సెంటర్ ఫర్ ఇంటర్‌నెట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే తెలుగు వికీ పీడియా మీద వర్క్‌షాపు జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు పవన్ సంతోష్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్, తెలుగు విభాగాధిపతి, రచయిత డాక్టర్ సుంకర గోపాల్, అధ్యాపకులు రామచంద్రుడు, జాన్‌బాబు, విక్టర్ తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి కల్యాణం

పెనుగొండ: సిద్ధాంతంలోని శ్రీ పార్వతీ సమేత శీతలింగేశ్వర స్వామి వారి కల్యాణం శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. వేదమూర్తులు ములపర్రు వాస్తవ్యులు దుంతుకుర్తి సత్యనారాయణ శర్మ బ్రహ్మత్వంలో అక్షింతల సత్య సురేష్, నాగ సూర్య లక్ష్మీ కుమారి దంపతులతో కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి సాయంత్రం స్వామి వార్ల గ్రామోత్సవం నిర్వహించారు.

అట్టహాసంగా మంత్రి కారుమూరి నామినేషన్

- జనసంద్రమైన తణుకు
- తరలివచ్చిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు
- మార్మోగిన జై జగన్ నినాదాలు



తణుకు అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు పాదయాత్రగా వెళ్తున్న మంత్రి కారుమూరి



తణుకులో నామినేషన్ అనంతరం మొదటగా ఓటు అడుగుతున్న మంత్రి కారుమూరి, లక్ష్మీకిరణ్ దంపతులు, చిత్రంలో మేకా శేషుబాబు

తణుకు అర్బన్: వైఎస్సార్ సీపీ తణుకు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కారుమూరి వెంకట నాగేశ్వరరావు నామినేషన్ ఘట్టం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గ నలుమూలల నుంచి 20వేల మంది పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. దీంతో తణుకు పట్టణం జనసంద్రంగా మారింది. ప్రధాన రహదారులన్నీ అభిమానులతో నిండిపోయాయి. తణుకు నియోజకవర్గ పరిధిలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు మంత్రి కారుమూరితో అడుగేస్తూ తణుకు సజ్జాపురం నుంచి రాష్ట్రపతి రోడ్డు మీదుగా తహసిల్దారు కార్యాలయానికి చేరుకున్నారు. పాదయాత్రలో మంత్రి కారుమూరికి దారిపొడవునా మహిళలు హారతులివ్వగా, అభిమానులు పూలమాలలు వేశారు. ఈ నేపథ్యంలో తణుకు రాష్ట్రపతి రోడ్డు మొత్తం రెపరెపలాడుతున్న పార్టీ జెండాలతో తీన్‌మార్ డప్పులతో నిర్వహించిన పాదయాత్రతో రాష్ట్రపతి రోడ్డు కిక్కిరిసిపోయింది. అనంతరం తణుకు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు శుక్రవారం ఎన్నికల అధికారి బీవీ రమణకు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మంత్రి కారుమూరి సతీమణి లక్ష్మీకిరణ్ రెండు సెట్లు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఉదయం 10.26 గంటలకు ముహూర్తంగా నామినేషన్ పత్రాలు అందజేసేందుకు తణుకు తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల అధికారి కార్యాలయానికి ముందుగానే చేరుకున్నారు. మంత్రి కారుమూరి వెంట ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, న్యాయవాది బలిజేపల్లి రవిశంకర్, వి.సీతారాం, కారుమూరి అల్లుడు దిలీప్ ఉన్నారు.

మొదటి ఓటడిగిన మంత్రి కారుమూరి

నామినేషన్ అనంతరం సెంటిమెంట్‌గా తణుకులోని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘ నాయకులు మాజేటి వెంకట సూర్య నాగేశ్వర ప్రకాష్, జయలక్ష్మి దంపతుల నివాసానికి వెళ్లి తణుకు అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. మంత్రి కారుమూరి నామినేషన్ ప్రక్రియలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ కమిటీ సభ్యులు మేకా శేషుబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్, పెన్మెత్స సుబ్బరాజు, ఇందుగపల్లి బలరామకృష్ణ, మారిశెట్టి శివశంకర్, మల్లిరెడ్డి నాగార్జున, మెహర్ అన్సారీ, మంగెన సూర్య, బోడపాటి వీర్రాజు, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, నూకల కనకదుర్గ, కోట నాగేశ్వరరావు, భూపతిరాజు కృష్ణంరాజు, చేశెట్టి లలితా శంకర్, కారుమంచి యోహాన్, జంగం ఆనంద్‌కుమార్, నియోజకవర్గం నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



ఎడ్యుహోలిక్ కాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైన విద్యార్థినులతో కళాశాల యాజమాన్యం

తణుకు టౌన్: తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన ఎడ్యుహోలిక్ ప్రాంగణ ఎంపికల్లో 23 మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె రామకృష్ణ తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులు విశాఖపట్టణం, కాకినాడలలో విధులను నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికై న విద్యార్థినుల కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ యూ లక్ష్మీ సుందరిబాయి, ఇతర అధ్యాపక సిబ్బంది అభినందించారు.

కార్గో బుకింగ్ ఏజెంట్ల కోసం దరఖాస్తులు చేసుకోండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం బస్టాండ్‌లోని కార్గో కార్యాలయం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు కొరియర్స్ పంపుతూ వ్యాపారస్తులకు, వ్యవసాయదారులకు విస్తృత సేవలు అందిస్తున్నట్లు, కార్గో కార్యాలయంలో కంటైనర్ సదుపాయం ఉందని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. పెంటపాడు, పెనుమంత్ర మండలాల్లో బుకింగ్ ఏజెంట్లు అవసరం ఉందని చెప్పారు.

అప్రమత్తతతో నష్ట నివారణ



తణుకు: ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



ఆస్పత్రుల్లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తణుకు: అప్రమత్తంగా వ్యవహరిస్తే చాలా వరకు అగ్ని ప్రమాదాలను, ఇతర నష్టాలను నివారించవచ్చని తణుకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఐ.అజయ్‌కుమార్ అన్నారు. తణుకు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తణుకు బీఎస్ఎన్ఎల్ కార్యాలయంతో పాటు ప్రైవేటు ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. అకస్మాత్తుగా మంటలు చెలరేగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. మంటలను అదుపు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మేన్లు జీడీవీ ప్రసాద్, అల్లు అప్పారావు, డ్రైవర్ ఆపరేట్లు బి.సుధాకర్, ఫైర్ మేన్లు బి.చిట్టిబాబు, ఐ.హేమంత్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన
తాడేపల్లిగూడెం (టీఓసీ): అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆరోవ రోజు అగ్నిమాపక అధికారి గణేశ్న వెంకట రామారావు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. రామారావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగినప్పుడు ఎలా వ్యవహరించాలో తెలుపుతూ డెమో నిర్వహించారు. అనంతరం కరపత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కారుమూరి నామినేషన్‌కు తరలిన నేతలు



తణుకులో జరిగే మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు నామినేషన్ కార్యక్రమానికి తేతలి నుంచి బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు

తణుకు టౌన్: తణుకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారుమూరి నాగేశ్వరరావు శుక్రవారం తణుకులో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తణుకు రూరల్ మండలం నుంచి వైఎస్సార్ సీపీ నేతలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ర్యాలీగా వెళ్లిన మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, ఎంపీపీ రుద్ర ధనరాజు, జెడ్పీటీసీ ముళ్లపూడి అన్నపూర్ణదేవి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, ఏఎంసీ చైర్మన్ సత్తా కృష్ణవేణి, వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఇందుగపల్లి బలరామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, మండల రైతు విభాగం అధ్యక్షుడు డీ కృష్ణంరాజు, తేతలి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, వేల్పూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ గారపాటి పద్మజ, బొట్టి శేషకుమారి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, అడ్డా బాబు, కరిబండి రాజేష్, మల్లిపూడి చిన్నయ్య, మజ్జి పద్మ, పాలా శ్రీను, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, జేకే రాజు, నిమ్మకాయల సురేష్ బాబు, పేరిచర్ల సతీష్ రాజు, గ్రామ కమిటీల అధ్యక్షుడు ఎస్ గోపాల కృష్ణ, బాబ్జి, నాయకులు కోట స్వామీజీ, భూపతిరాజు రామకృష్ణంరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇరగవరం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారుమూరి నాగేశ్వరరావు శుక్రవారం తణుకులో నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఇరగవరం మండలంలో 21 గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, వెలగల సాయిబాబా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, కె ఇల్లిందలపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా తెప్పోత్సవం



కె. పెంటపాడులో హంసవాహనంపై విహరిస్తున్న సీతారాములు

పెంటపాడు: మండలంలో కె. పెంటపాడు బైరాగి మఠంలో జరుగుతున్న సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈవో శివశంకర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి నిత్యార్చనలు, నిత్యహోమాలు చేశారు. రాత్రి 8 గంటలకు రేలంగి బాలకృష్ణ ఈవెంట్స్ ఆధ్వర్యంలో తెప్ప అలంకరణ, ప్రత్తిపాడుకు వారిచే విద్యుత్ అలంకరణ, రాత్రి 10 గంటల వరకు స్వామి వారు ప్రత్యేంకగా ఏర్పాటు చేయబడిన తెప్పోత్సవం పై విహరించారు. ఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. త్రిలోచనదాస్, పూర్ణచంద్రత్రిపాఠి, గోపాలకృష్ణ తదితరుల అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా మిరుమిట్లు గొలిపే భారీ బాణసంచా కాల్చారు. యానాలపల్లి, పెంటపాడు, బోడపాడు, ఆకుతీగపాడు, ఉమామహేశ్వరం, జట్లపాలెం పలు గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చిత్రకారుడు రామశాస్త్రికి ప్రతిభా పురస్కారం



పురస్కారం అందుకుంటున్న చిత్రకారుడు రామశాస్త్రి

తణుకు: సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీరామనవమి ప్రతిభా పురస్కారం అవార్డు ప్రదానం కార్యక్రమంలో తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు ఎస్‌వీ రామశాస్త్రికి ప్రతిభా పురస్కారం అందజేశారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానం కార్యక్రమంలో రామశాస్త్రిని ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు రూ. 40 వేలు నగదు పురస్కారం అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు ఎల్‌వీ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.

ఉపాధి హామీ చట్టం సమగ్ర అమలుకు పోరాడాలి



మాధవరం గ్రామంలో కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: ఉపాధి హామీ చట్టం సమగ్రంగా అమలుకు పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మాధవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సందర్శించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ యుపీఏ ప్రభుత్వంపై వామపక్షాల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ చట్టం సాధించుకోవడం జరిగిందన్నారు. దీన్ని సమగ్రంగా అమలు చేసుకోవాలంటే కూలీలు పోరాటాలు ద్వారా కాపాడుకోవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పని ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన మంచినీరు, టెంట్లు, పనిముట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మండల కార్యదర్శి కండెల్లి రమేష్‌బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మీ, సాదే సంధ్య, సాదే ప్రశాంతి కుమారి, లక్ష్మి, సత్యనారాయణ, వెంకట్రావు, నరసయ్య పాల్గొన్నారు.

మానవత సేవలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న మానవత జిల్లా చైర్మన్ తాడేపల్లి మోహనరావు, తదితరులు

పెంటపాడు: మానవత సేవలు అభినందనీయమని పలువురు వక్తలు తెలిపారు. పెంటపాడు, పరిమెళ్ల, గూడెం సాంఘీక సంక్షేమ ఎస్సీ హస్టల్ విద్యార్థులకు జిల్లా మానవత సంస్థ ఆధ్వర్యంలో విలువైన వస్తువులు బహుకరించారు. 6 ఫ్యాన్‌లు, 6 ట్యూబ్ లైట్లు, విద్యార్థులకు ఉపయోగపడే టాయిలెట్ ఇతర సామాన్లు, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మావవత చైర్మన్ మోహనరావు మాట్లాడుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల ఉన్నతి కోసం జిల్లాలో వేలాది రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి ఒక ప్రణాళికా బద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చన్నారు. విద్య వల్లే దేశం అభివృద్ధి చెందుతున్న విషయాన్ని హస్టల్ విద్యార్థులు గుర్తించాలన్నారు. ఎంఈవో టీవీ రామకృష్ణ, మండల మానవత అధ్యక్షుడు నల్లమిల్లి ప్రభాకరరెడ్డి, సభ్యులు సత్తారు రాము, రామలింగేశ్వరావు, ప్రసాద్, కుదుళ్ల నారాయణరావు, మానవత సభ్యులు పాల్గొన్నారు.

నేడు బైరాగిమఠంలో చక్రస్నానం

పెంటపాడు: మండలంలోని కె. పెంటపాడు బైరాగి మఠంలో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని శనివారం చక్రస్నానం చేయనున్నట్లు ఈవో శివశంకర్ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి నిత్యార్చనలు, విశేషపూజలు, నిత్యహోమాలు, బలిహరణ కార్యక్రమంతో పాటు, స్వామివారికి వసంతోత్సవం, శ్రీ చక్రస్నానం, ధ్వజారోహణ, దీక్షా విరమణ, రాత్రి శ్రీ పుష్పయాగోత్సవం నిర్వహించనున్నట్లు ఈవో శివశంకర్ తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ హెల్త్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. డ్రై డే, ఫ్రై డే కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పలు అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో 14,15,16,28 వార్డుల్లో వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాలు, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు చంద్రకళ, ప్రశాంతి, అంబిక, ఆరోగ్య సహాయకులు కాంతారావు పాల్గొన్నారు.

మే 11న జాతీయ లోక్ అదాలత్

పాలకొల్లు సెంట్రల్: వాదించుకుంటే ఎవరో ఒక్కరే గెలుస్తారని అదే సమస్యను పరిష్కరించుకుంటే ఇద్దరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని మండల న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మే 11వ తేదీన స్థానిక కోర్టు ఆవరణలో ఉదయం 10 గంటల నుండి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. రాజీయోగ్యమైన కేసులను పరిష్కరించుకుంటే పట్టుదలలు పెరగవన్నారు. సమయం, నగదు వృథాకాకుండా ఉంటాయని, మానవ సంబంధాలు పెరుగుతాయన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



తణుకు టౌన్: దువ్వలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాడేపల్లిగూడెం అర్బన్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కొట్టు సత్యనారాయణను గెలిపించాలని ప్రజలు కోరుతున్న కొట్టు తనయుడు రాజేష్

తణుకు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాలకు చెందిన గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. శుక్రవారం సాయంత్రం పైడిపర్రులోని వైఎస్సార్ సీపీ నాయకులు, ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, ఇందుగపల్లి బలరామకృష్ణల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరావు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, నాయకులు కొత్తపల్లి చరణ్, డీ హేమ శ్రీలత, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని దువ్వ, వేల్పూరు, తేతలి, ముద్దాపురం, కోనాల, కొమరవరం, మండపాక తదితర గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రుద్ర ధనరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణ, గ్రామ సర్పంచ్‌లు అడ్డా బాబు, కరిబండి రాజేష్, పాలా శ్రీను, గ్రామ కమిటీల అధ్యక్షులు,నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, గోపాల కృష్ణ, టీ సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్ కుమార్, మండల రైతు విభాగం అధ్యక్షుడు డి కృష్ణంరాజు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

పేదల భరోసా జగన్
తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రంలో ప్రజలకు భరోసా ఇచ్చిన ఏకై క నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని కొట్టు బాల రాజేష్ పేర్కొన్నారు. స్థానిక 10 వార్డులో శురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలు శాంతిభద్రతలతో, ప్రశాంతమైన జీవనం సాగించాలంటే ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని కొట్టు తనయుడు రాజేష్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చామన సూర్యచంద్రరావు, కర్రి భాస్కరరావు, బోణం విజయనిర్మల, కొడే శ్రీను, కొల్లాటి బాలాజి తదితరులు పాల్గొన్నారు.